తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER




నారాయణపేట జిల్లాలో రేవంత్ పర్యటన
అప్పక్ పల్లిలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి హాజరు
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
రేవంత్ రెడ్డితో పాటు పాల్గొన్న బీజేపీ ఎంపీ డీకే అరుణ

ఎడిటర్: బక్క రవీందర్ సంపుటి:1 . సంచిక 184 శుక్రవారం, 21-02-2025

Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.

# వంజెం కేషా సరెండర్

**తెలంగాణ బ్యూరో, డైలీ రిపోర్ట్, ఫిబ్రవరి21**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కఠిన నిర్బంధాలతో పాటు వరుస ఎన్‌కౌంటర్ల కారణంగా మావోయిస్టు శక్తి క్రమంగా క్షీణిస్తోంది. అనేక మంది మావోయిస్టులు ఎదురు కాల్పుల్లో మరణిస్తుండగా, మరికొందరు లొంగుబాటుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా అలియాస్ జిన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది.వంజెం కేషా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందినది. చిన్నతనం నుంచే చైతన్య నాట్య మండలిలో పని చేసిన ఆమె, మావోయిస్టు పార్టీలోని సభ్యులతో పరిచయం పెంచుకుంది. 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరింది. 2019లో కేషా అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ అయ్యింది. అక్కడ కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారాయణ రెడ్డి (కొసా)కు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమితమైంది. 2021లో మావోయిస్టు కేంద్ర నాయకత్వం ఆమెను ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి కల్పించింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్‌గా పని చేసింది.

మావోయిస్టు పార్టీ గొత్తికోయ ఏరియా సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారాయణ అలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ వంజెం కేషా, అలియాస్ జెన్నీ వరంగల్ పోలీసు కమిషనర్ ముందు లొంగిపోయింది.

